# కోవిడ్-19
# కరోనావైరస్



| ప్రశ్నలు | మరియు | సమాధానాలు |
|---|---|---|
| మాస్కులు ధరించడం కరోనావైరస్ వ్యాప్తిని నిరోధిస్తుందా? |  | జలుబు మరియు దగ్గు వంటి COVID -19 లక్షణాలతో ఉన్న వ్యక్తులు మరియు COVID-19 సోకిన రోగులతో ఉన్న ఆరోగ్య నిపుణులు మాత్రమే మాస్కులు ఉపయోగించాల్సిన అవసరం ఉంది. ఒకవేళ మీరు బహిరంగ ప్రదేశాలకు వెళ్తే ఇతరుల తుమ్ము దగ్గు నుంచి మిమ్మల్ని రక్షించుకోవడానికి మాస్క్ లు ధరించవచ్చు. |
| మాంసాహారాన్ని తినడం ఆపేస్తే కరోనా వైరస్ వ్యాప్తిని అరికట్టవచ్చా? |  | మాంసం తినడం, కరోనా వైరస్ వ్యాప్తికి ఏ సంబంధం లేదు |
| COVID-19 కోసం వ్యాక్సిన్‌ను ఎంత త్వరగా అభివృద్ధి చేయవచ్చు? |  | ఏదైనా కొత్త కొత్త టీకా అభివృద్ధి చేయాలంటే సమయం పడుతుంది COVID-19 టీకా అభివృద్ధికి కూడా సంవత్సరం పైనే పడుతుంది |
| నాకు COVID-19 వైరస్ లక్షణాలు ఉంటే, నేను నేరుగా ఆసుపత్రిని సంప్రదించాలా? |  | వైద్యున్ని కలవాలో లేదో 104 కు ఫోన్ చేసి సలహా తీసుకోవచ్చు. |
| COVID-19 చికిత్సకు ఏదైనా ఇంటి నివారణలు ఉన్నాయా? |  | దీనికి అల్లోపతి లో మాత్రమే చికిత్స ఉంది. ఇంటి చిట్కాలు పనిచేయవు. రాకుండా జాగ్రత్తపడండి |
| COVID-19 వైరస్ వేడి మరియు తేమతో కూడిన వాతావరణంలో వ్యాపించగలదా? |  | అవును. ఇప్పటివరకు లభించిన సాక్ష్యాల నుండి, COVID-19 వైరస్ వేడి మరియు తేమతో కూడిన వాతావరణంతో సహా అన్ని ప్రాంతాలలో వ్యాపిస్తుంది. |
| వేడి నీళ్ళ స్నానం కరోనా వైరస్ వ్యాప్తి నిరోధానికి ఉపయోగపడుతుందా? |  | లేదు , వేడి నీళ్ళ స్నానాలు కరోనా వైరస్ సంక్రమణను నిరోధించవు. |

| | | |
|---|---|---|
| న్యుమోనియా టీకాలు కరోనా నుండి రక్షిస్తాయా? |  | లేదు, మునుపటి టీకాలు కరోనా వైరస్ నుండి మిమ్మల్ని రక్షించవు |
| శరీరంపై ఆల్కహాల్ ఆల్ లేదా క్లోరిన్ తల్లి నట్లయితే కరోనావైరస్ చనిపోతుందా? |  | లేదు, ఆల్కహాల్ లేదా క్లోరిన్ చల్లడం కరోనా వైరస్ను చంపదు. |
| కరోనావైరస్ (Covid 19) సంక్రమణను నివారించడానికి ముక్కు ను సెలైన్ తో క్రమం తప్పకుండా కడగడం సహాయపడుతుందా? |  | లేదు, ఇది సహాయం చేయదు. |
| కొత్త కరోనావైరస్ దోమ కాటు ద్వారా వ్యాపించగలదా? |  | లేదు, దోమలు కరోనా వైరస్ ను వ్యాప్తి చేయవు. |
| వెల్లుల్లి తినడం కరోనావైరస్ సంక్రమణను నివారించగలదా? |  | వెల్లుల్లి తినడం వలన కరోనా వైరస్ నుండి రక్షణ లభించదు |
| కరోనా వైరస్ నివారించడంలో మరియు చికిత్స చేయడంలో యాంటీబయాటిక్స్ ప్రభావవంతంగా ఉన్నాయా? |  | లేదు, యాంటీబయాటిక్స్ వైరస్ లకు వ్యతిరేకంగా పనిచేయవు - అవి బ్యాక్టీరియాకు వ్యతిరేకంగా మాత్రమే పనిచేస్తాయి |
| కొత్త కరోనావైరస్ వృద్ధులను ప్రభావితం చేస్తుందా, లేదా యువకులు కూడా బారిన పడుతున్నారా? |  | అన్ని వయసుల వారికి కొత్త కరోనావైరస్ సోకుతుంది. వృద్ధులు, మరియు ముందుగా ఉన్న ఏదైనా జబ్బు ఉన్నవారు వైరస్‌తో తీవ్రంగా అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉంది. |
| కొత్త కరోనావైరస్ను (Covid 19) నివారించడానికి లేదా చికిత్స చేయడానికి ఏదైనా నిర్దిష్ట మందులు ఉన్నాయా? |  | ఈ రోజు వరకు, కొత్త కరోనావైరస్ (2019-nCoV) ను నివారించడానికి లేదా చికిత్స చేయడానికి నిర్దిష్ట ఔషధాలు సిఫారసు చేయబడలేదు. అయినప్పటికీ, వైరస్ సోకిన వారు లక్షణాల నుండి ఉపశమనం పొందటానికి, కోలుకోవడానికి సరైన చికిత్స తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతున్నవారు కోలుకోవడానికి మెరుగైన సంరక్షణ పొందాలి. |

**మీకు ఏవైనా సందేహాలు ఉంటే, దయచేసి వెంటనే 104 కు కాల్ చేయండి.**

NIRDPR | CRU COMMUNICATION RESOURCE UNIT A JOINT INITIATIVE OF NIRDPR & UNICEF

World Health Organization India

unicef for every child

Source of images: Freepik.com